ChimataMusic.com
Patha Patala Parnasala

# నీలి మేఘమా.. జాలి చూపుమా.. ఒక్క నిమిషమాగుమా

చిత్రం: అమ్మాయిల శపధం (1975)

పాడినవారు: బాలు, వాణీ జయరాం

సంగీతం: విజయ భాస్కర్

గీత రచయిత: ఆచార్య ఆత్రేయ

---

పల్లవి:

నీలి మేఘమా.. జాలి చూపుమా.. ఒక్క నిమిషమాగుమా

నా రాజుతో.. ఈ రాతిరి.. నన్ను కలిపి వెళ్ళుమా

కన్నె అందమా.. కలత మానుమా.. ఒక్క నిమిషమాగుమా

నీ దైవము.. నీ కోసము.. ఎదుట నిలిచె చూడుమా

ChimataMusic.com
Patha Patala Parnasala

చరణం 1:

అనుకోని రాగాలు వినిపించెనే.. కనరాని స్వర్గాలు దిగి వచ్చెనే

అనుకోని రాగాలు వినిపించెనే.. కనరాని స్వర్గాలు దిగి వచ్చెనే

కలలు పండి నిజముగా.. కనుల ఎదుట నిలిచెగా

రా జాబిలీ.. నా వెచ్చెలీ.. జాగేల ఈ వేళ నను చేరగా

నీలి మేఘమా.. జాలి చూపుమా.. ఒక్క నిమిషమాగుమా

నా రాజుతో.. ఈ రాతిరి.. నన్ను కలిపి వెళ్ళుమా

చరణం 2:

కళ్యాణ మేళాలు మ్రోగించనా.. కంఠాన సూత్రాన్ని ముడివేయనా

కళ్యాణ మేళాలు మ్రోగించనా.. కంఠాన సూత్రాన్ని ముడివేయనా

గుండె గుడిగా చేయనా.. నిన్ను కొలువు తీర్చనా

నీ దాసినై.. సావాసినై.. నా ప్రేమ పుష్పాల పూజించనా

కన్నె అందమా.. కలత మానుమా.. ఒక్క నిమిషమాగుమా
నీ దైవము.. నీ కోసము.. ఎదుట నిలిచె చూడుమా

ChimataMusic.com
Patha Patala Parnasala